

వ్యవసాయరంగానికి ప్రాధాన్యత

నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విత్తనం వేసిన దగ్గర నుంచి పంట అమ్ముకొనే వరకు రైతుకు అండగా నిలుస్తుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల పథకం విధివిధానాలు మరియు రాయితీ వివరాలపై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కష్ణా రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వర రావు ఉన్నారు.

అధికారులపై ప్రభుత్వం ఒత్తిళ్లు..!

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' పథకం కింద నత్తనడక సాగుతోంది. సుమారు నాలుగేళ్ల నుంచి సాగుతోన్న ఆ పథకాన్ని ఇప్పుడు వేగవంతం చేశారు. ప్రభుత్వం కాల పరిమితి ముగుస్తుండడంతో జగనన్న కాలనీలను ప్రారంభించడం ద్వారా తమ ప్రభుత్వం ఎలా పనిచేసిందనే విషయాన్ని ప్రజలకు చూపాలని చూస్తున్నారు. అందులో బాగంగానే పెద్ద ఎత్తున జగనన్న కాలనీలు ప్రారంభం చాలని అధికారులపై ఒత్తిడి తీసుకొస్తు న్నారు. ఇందుకు అధికారులు ఉత్సాహం చూపుతుండగా, లబ్ధిదారులు మాత్రం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 1341 కాలనీల్లో సుమారు 94 వేల ఇళ్లు మంజూరు చేశారు.ఇందులో కేవలం 15 శాతం మాత్రమే పూర్తి చేశారు. ఇళ్లు పూర్తి చేస్తారా లేదా అంటూ స్థానిక అధికారులు లబ్ధిదారులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రభుత్వం స్పీడ్ పెంచింది..

- గృహనిర్మాణంలో.లబ్ధిదారుల నిరుత్సాహం..!
- డబ్బులు సరిపోక ఇబ్బందులు
- జగనన్న కాలనీల్లో ఇది పరిస్థితి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు కట్టించడానికి శ్రీకారం చుట్టింది. పట్టణ ప్రాంతాల్లో 6 అంకణాలు, గ్రామీణ ప్రాంతాల్లో 9 అంకణాలు స్థలం కేటాయించింది. ఎప్పుడో ఈ నిర్మాణాలు పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వడం మంచిదే అయినప్పటికీ గృహనిర్మాణం కోసం ప్రభుత్వం కేవలం రూ. 1.80 లక్షలు మాత్రమే కేటాయించింది. ప్రస్తుతం పెరిగిన ధరలతో ఈ మొత్తం కనీసం లెంటల్ లెవల్ వరకు మాత్రమే నిర్మాణం జరిగే అవకాశాలున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల జీవన విధానంలో అనేక మార్పులొచ్చాయి. కూలీ పనులు లేకపోవడం, అప్పుడు దొరకకపోవడం, ఇటుంచింది. ఇటుక, సిమెంట్, కమ్మితోపాటు కూలీల ధరలు పెరిగాయి.

ఇలాంటి పరిస్థితుల్లో గృహనిర్మాణం ఆలస్యంగా సాగుతోంది. నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడంతో బ్యాంకుల నుంచి రూ.30వేలు రుణం ఇప్పించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. నెల్లూరు నగరంలో వెంకటేశ్వరపురం, భగత్ సింగ్ కాలనీ, కొత్తూరు ప్రాంతం, ఇలా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున గృహనిర్మాణ పనులు చేపట్టారు. జిల్లాలోను 94 వేల గృహాలు నిర్మాణ చేపట్టారు. అధికారిక లెక్కల ప్రకారం 14 వేలు పూర్తి చేశారని చెబుతున్నారు. ఇందులో మౌలిక వసతులు కల్పన అంతం మాత్రం ఉంది. తాగునీరు, విద్యుత్, కీలకంగా ఉండడంతో వాటిపై అధికారులు దృష్టిపెట్టారు. అధికారులు ప్రభుత్వ ఆదేశంతో హడావుడిగా పనులు ప్రారంభించినా నిర్మాణానికి అవసరమైన నీటి వసతుల్లేక పలుచోట్ల ఆలస్యంగా సాగుతున్నాయి. కావలి, నెల్లూరు, ఆత్మకూరుతోపాటు పలు ప్రాంతాల్లో పనులు నిలిచి పోయాయి. మొదలుకానివి, పునాది దశలో ఉన్నవి, బేస్మెంట్, శ్లాబ్ మట్టం. శ్లాబ్ వేసింది. పూర్తయ్యింది ఇలా వివిధ దశల్లో పనులు సాగుతున్నాయి.

ఎఎస్‌పేట మండలం పమిడిపాడులో నిర్మాణ దశలో ఉన్న గృహ నిర్మాణాలు

సమయం లేదు..పూర్తి చేయండి..!

రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగనన్న కాలనీలు పూర్తి చేయాలని చూస్తుంది. మరి కొద్ది మాసాల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో అంతకు ముందే జిల్లాలోని అన్ని ఇళ్లను పూర్తి చేయాలని చూస్తున్నారు. మే నాటికి జిల్లాలోని ఆత్మకూరు, కందుకూరు, కావలి, కోవూరు, నెల్లూరు, సర్వేపల్లి, ఉదయగిరి, వెంకటగిరి, నియోజకవర్గాల్లో 54,231 ఇళ్లు మంజూరయ్యాయి. పూర్తి చేసింది కేవలం 5664 మాత్రమే. నెల్లూరు సిటీ, గూడూరు నియోజకవర్గాలు మినహాయిస్తే అప్పటికి 18,121 ఇళ్లు మొదలు పెట్టలేదు. అటు తరువాత ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులపై తీవ్రమైన ఒత్తిడి చేశారు. నిత్యం వీడియో కాన్ఫరెన్స్‌లో ఉక్కిరిబిక్కిరి చేశారు. ఓ వైపు ప్రభుత్వం ఆదేశాలు, మరో వైపు లబ్ధిదారుల వద్ద నగదు లేకపోవడంతో జిల్లా అధికారులు నలిగిపోతున్నారు. ప్రస్తుతం కేవలం 15 శాతం మాత్రమే ఇళ్లు పూర్తి చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. మరో రెండు, మూడు నెలలు మాత్రమే సమయం ఉండడంతో ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో అధికారులున్నారు.

దంత పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పెన్షనర్లు ఐక్యం కావాలి : విటపు

నెల్లూరు :భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు పెన్షనర్లు అందరూ సంఘటితం కావాలని మాజీ ఎంఎల్‌సి విటపు బాల సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్ భవన్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్ఎం గౌస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం , ఇందిరా మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల అధినేత డాక్టర్ కె.వివేకానందరెడ్డి హాజర య్యారు. పెన్షనర్ల సమస్యలను మాజీ ఎంఎల్‌సి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పెన్షనర్లకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టరు వివేకానందరెడ్డి మాట్లాడుతూ దంత సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రమణయ్య, జిల్లా శాఖ కోశాధికారి జె. హజరత్తయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్.శ్రీనాద్, అర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ రఘునాద్, రాష్ట్ర సెక్రటరీ ఎస్.మాలకొండయ్య, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఈసి సభ్యులు పాల్గొన్నారు.

25న 'కొమ్మినేని' రాక

ప్రజాశక్తి-నెల్లూరు :సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు 25వ తేదీన నగరానికి రానున్నట్లు డిపిఆర్ఒ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు సింహపురి సాంస్కృతిక సమాఖ్య టౌన్ హాలులో ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గహం చేరుకుంటారన్నారు. రాత్రి బస చేస్తారు. 26వ తేదీ ఉదయం 8 గంటలకు నెల్లూరు నుంచి బయలు దేరి ఒంగోలు వెళ్తారన్నారు.

వృత్తిదారులకు ప్రోత్సాహం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలుపై ప్రత్యేక దష్టి పెట్టి చేతివత్తుల వారికి ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ ఎం .హరి నారాయణన్ మాట్లాడుతూ వత్తి పనిలో నైపుణ్యాన్ని పెంచి వారి వుత్పతులను ప్రోతహించడానికి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేదోడు పథకం కింద వత్తి , చిన్న వ్యాపారాలు చేసుకునే పేదలకు రుణాలు అందిస్తున్న దన్నారు . పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. పథకానికి చేతివత్తుల వారు, సాంప్రదాయ వత్తుల వారు అర్హులని, 18 సంవత్సరాలు నిండి ఉండాలని, కుటుంబానికి ఒకరు మాత్రమే అర్హులని, కమిటీ సభ్యులకు వివరించారు. పొల్యూషన్ కంట్రోల్ ఈఈ, సిహెచ్ రాజశేఖర్, ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్స్పెక్టర్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్,జిల్లా ఫైర్ ఆఫీసర్, శ్రీనివాస రావు, కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి బి చందర్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

మహాధర్నాను జయప్రదం చేయండి..!

కెవిపిఎస్, వ్య.కా.స

ప్రజాశక్తి-నెల్లూరు:దళితుల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం, దళిత పేటల అభివద్ధి సమా నత్వం కోసం ఈనెల 29వ తేదీ విజయవాడలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో ఈ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాన్ని వ్యతిరేకిస్తూ, భారత లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరుతూ, జస్టిస్ పున్నయ్య గారి కమిటీ సిఫార్సులు అమలు చేయాలని , కోనేరు రంగారావు గారి కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ధర్నా నిర్వహించడం జరుగు తుందని ధర్నాలో, దళితులు వ్యవసాయ కార్మికులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య ఆలూరి తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జే .వెంకమరాజు, మంగలి పుల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు చంద్ర రాజగోపాల్, పి శ్రీరాములు మూలే వెంగయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆస్పత్రి ప్రతిష్టను దిగజార్చొద్దు

ప్రజాశక్తి-కందుకూరు : తప్పుడు వార్తలతో కందుకూరు ఏరియా ఆస్పత్రి ప్రతిష్టను దిగజార్చ వద్దని ఆస్పత్రి బాధ్యులు డాక్టర్ శకుంతల పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో శకుంతల విలేకర్లతో మాట్లాడారు. గత రెండు రోజుల కిందట ఒక మహిళ చంటి బిడ్డతో ఆస్పత్రికి రాగా వైద్య పరీక్షలకు డబ్బులు అడిగినట్లుగా, దానికోసం తన కాళ్ల పట్టీలను తాకట్టు పెట్టినట్లు సోషల్ మీడియాలో రావడం తమను కలిచివేసిందన్నారు. అసలు ఆ మహిళ ఆసుపత్రికి రానే రాలేదన్నారు. వచ్చినట్లు తమ వద్ద వివరాలు లేవన్నారు. ఆరోజు ఆస్పత్రి ఓపి లిస్టులో ఆ సదరు మహిళ పేరు లేదన్నారు. అది ముమ్మాటికీ ఫేక్ వార్తని ఆమె ఖండించారు. తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆస్పత్రిని ముందుకు తీసుకెళు న్నామని,దీనికి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. సమావేశంలో డాక్టర్ ఇంద్రాణిఉన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శకుంతల

మండలి ప్రివిలేజ్ కమిటీ సభ్యులుగా 'తూమాటి'

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ మోషన్ రాజు శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ సభ్యులుగా ఎంఎల్‌సి తూమాటి మాధవరావును నియమించారు. తూమాటి మాధవరావు కందుకూరు నియోజక వర్గనికి చెందన వ్యకి. ఆయన ఎంఎల్‌సిగా ఉన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీలోని కొత్తపల్లెపాలెం గ్రామానికి చెందిన 8 కుటుంబాల వారు శనివారం టిడిపిలో చేరాయి. కందుకూరు లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన మాకా ప్రసాదు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, గొల్లపోతు కోటేశ్వర రావు, గొల్లపోతు సురేష్, గొల్లపోతు జాలయ్య, కొక్కిలగడ్డ ఆది నారాయణ, కొక్కిలగడ్డ ఏడు కొండలు, కొక్కిలిగడ్డ జయరాం లు పార్టీలో చేరారు.ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ప్రస్తుతం చంద్రబాబు అరెస్టుపై వాస్తవాలను ప్రజలకు తెలియ చెప్పాలని నాగేశ్వరరావు వారికి సూచించారు. నియోజకవర్గ పరిశీలకురాలు కే. కుసుమకుమారి గారు, కరేడు గ్రామపార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాదు, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు ఉన్నారు.

టిడిపిలో చేరిన వారితో ఇంటూరి

పురుగు మందు తాగి వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని చీమిడిదిపాడు గ్రామానికి చెందిన చిత్తారి యానాదమ్మ(60) పురుగుమందు తాగి మృతి చెందినట్లు పోలీసులు శనివారం తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మామిడి చెట్లు తెగులు నివారణ పురుగుమందు తాగి స్పృహతప్పి పడిపోవడంతో గమనించిన ఇరుగుపొరుగువారు ఆమె బంధువులకి సమాచారం పంపారు. పొలం పనికి పోయిన ఆమె బంధువులు ఇంటికి వచ్చి చూడగా మతి చెందినట్లు నిర్ధారణ చేసుకొని పోలీసులకి సమాచారం ఇచ్చారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వృదురాలు మతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లడ్డూ @ రూ. 1,50,116

ప్రజాశక్తి-కందుకూరు : వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా కందుకూరు మండలం కోవూరులోని రెడ్డి సత్రం వద్ద గణేష్ విగ్రహం ఏర్పాటు చేశారు. గత ఆరు రోజులుగా పూజలు నిర్వహించారు. వినాయక స్వామి నిమజ్జనం సందర్భంగా శనివారం లడ్డూ వేలంపాట జరిగింది. ఇక్కడ ఏర్పాటు చేసిన లడ్డునూ దక్కించుకునేందుకు స్థా నికులు పోటీ పడ్డారు. 30 కేజీల లడ్డుతో పాటుగా 250 గ్రాముల వెండి ప్లేటు ను గ్రామానికి చెందిన దారుకుమల్లి కష్ణారెడ్డి, ఆయన కుమారులు నరసింహారెడ్డి, చైతన్య రూ. 1,50,116 వేలంలో హెచ్చుపాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ, స్థానికులు వారికి అభినందనలు తెలిపారు. అట్ట హాసంగా మేళతాళాలతో ఊరేగింపుగా కష్ణారెడ్డి కుటుంబ సభ్యులు లడ్డును ఇంటికి తీసుకెళ్లారు. గత ఏడాది లడ్డు పాట రూ. 1,30,116 పలికింది. ఈ సారి లడ్డూ ధర గత సంవత్సరం కంటే రూ. 20,000అధికంగా పలికింది. ఈ ఏడాది 1,50,116 పలకడం పట్ల గణేష్ విగ్రహ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.



అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

నెల్లూరు :అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారిస్తామంటూ చేసిన హామీలను అమలు చేయాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు జి.నాగేశ్వరరావు తెలిపారు. శనివారం నగరంలోని ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల అపరిష్కృత సమస్యలపై అసెంబ్లీలో చర్చలు నిర్వహించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ రెండో రోజు అంగన్‌వాడీ హెల్పర్లు, నిరసన ధర్నా చేపట్టారు. సిఐటియు నాయకులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇస్తున్న వేతనం కంటే అధనంగా వెయ్యి రూపాయలు వైసిపి ప్రభుత్వం ఇస్తుందని ఆర్భాటంగా ప్రకటన చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డ ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో అంగన్‌వాడీలకు చేసిన హామీలను విస్మరించారన్నారు. సమస్యల పరిష్కారం కోసం 25వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు వై. సుజాతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ చర్యల ఫలితంగా అంగన్‌వాడీలు స్వచ్ఛందంగా తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి వెళ్ళిపోతున్నారన్నారు. తక్షణమే అంగన్‌వాడీలపై పనిభారం తగ్గించాలని, వేధింపులను నివారించాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, నగర కార్యదర్శి కె.పద్మా, అంగన్‌వాడీ కామాక్ష్మ, సంపూర్ణ, పలువురు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు , అంగన్‌వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

కందుకూరు :అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతగి మిగిలిందని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె రజియా విమర్శించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెండో రోజు శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ శోభిక కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కందుకూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు రాజేశ్వరి అధ్యక్షత వహించించారు. రజియా మాట్లాడుతూ మాట్లాడుతూ సిఎం ఎన్నికల సందర్భంగా తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతానని ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదన్నారు. అంగన్‌వాడీలపై పనిభారం పెంచారని విమర్శించారు. సమస్యలపై ప్రభుత్వ స్పందించకపోతే ఈనెల 25న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డిఒ ఆఫీస్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్షులు వాకా లతారెడ్డి, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు ఆర్ సరస్వతి, లింగసముద్రం మండల కార్యదర్శి బి.మార్తమ్మ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఏ అనురాధ, కందుకూరు ప్రాజెక్టు కార్యదర్శి ఎస్ కే రహంతున్నీసా,ఐద్వా కందుకూరు పట్టణ అధ్యక్షురాలు ఎం పద్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జివిబి కుమార్, ఎస్.కె.గౌస్, సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్.డి. గౌస్ బాషా అంగన్వాడీల ధర్నాకు సంఘీభావంగా మాట్లాడారు. కందుకూరు, ఉలవపాడు ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

కందుకూరులో..

నెల్లూరులో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

'నారాయణ'లో 1న వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

అక్టోబర్ 1వతేదీన ప్రపంచ వద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ దంత వైద్యశాలలో రు.15 వేలు ఖర్చు అయే కట్టుడు పళ్ళ సెట్ రూ 1000కు అందిస్తున్నట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజీనాల్డ్ తెలిపారు. శనివారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మలి దశలో దంత సమస్యలు వస్తాయన్నారు. దంతాలు అందానికే కాదు ఆరోగ్యానికి అవసరమన్నారు. ఈ నేపథంయలో నారాయణ వంత వైద్యశాల, కట్టుడు పళ్ళ చికిత్సా విభాగం వారి ఆధ్వర్యంలో రూ.1000/- లకే పూర్తి కట్టుడు పళ్ళ సెట్ తీసిపెట్టుకొనే విధంగా అమర్చేదన్నారు .నారాయణ దంత వైద్య కళాశాల కో ఆర్డినేటర్ డాక్టర్ కెవి. సునీల్, నారాయణ దంత వైద్య కళాశాల, కట్టుడు పళ్ళ చికిత్సా విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ వి. దిలీప్ నాగ్, మెడికల్ కాలేజ్ ఏజిఎం భాస్కర్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచ వద్ధుల దినోత్సవం సందర్భముగా సెప్టెంబర్ 25 వ తేది నుండి అక్టోబర్ 25 వ తేది వరకు నామమాత్రపు ఖర్చుతో పూర్తి కట్టుడు పళ్ళ శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. వివరాలకు 7780473823 సంప్రదించాలన్నారు. నారాయణ దంత వైద్య కళాశాల వైద్యులు డాక్టర్ టి. పవన్ కుమార్, డాక్టర్ వి. వంశీ కష్ణ రెడ్డి, డాక్టర్ కెవి.శరత్ బాబు, ఏడి. అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నారాయణ వైద్యులు

చంద్రబాబుకు మద్దతుగా టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరులోని టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరాయి. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి బిసిలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి రిలే దీక్షల్లో పాల్గొని చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరామ్ దీక్షల్లో పాల్గొన్న వారందరినీ అభినందించారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు తన్నీరు ఏడుకొండలు, అమ్మనబ్రోలు మాధవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ, నాయకులు ముచ్చు వేణు, ముచ్చు లక్ష్మీరాజ్యం, ఓగుబోయిన యానాది, గద్దగుంట శ్రీనివాసులు, ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకష్ణ, మహర్షి శ్రీను, పసుపులేటి శ్రీను, పోలుబోయిన శ్రీను, కన్నా ప్రసాద్, రాచగర్ల శివ, రాసాని కష్ణ, సన్నెబోయిన సుబ్బారావు, నగళ్ళ హరిబాబు, పోలుగంగు కష్ణ, మద్దసాని శ్రీను, గద్దగుంట రామకష్ణ, జాజుల కొండయ్య, చిత్తారి శ్రీను, మేకపోతుల రాఘవయ్య, మాలకొండయ్య, బుల్లియ్య , చిట్యాల యానాదయ్య, టెంకం మల్లికార్జున, మేకల మాల్యాద్రి, నారిబోయిన నారాయణ, నారిశెట్టి వెంకటేశ్వర్లు, బోడి సురేష్, అర్థాకుల చినసత్యం, కామినేని వీరయ్య, ప్రగడ మోహన్, బక్కమంతల మాల్యాద్రి, ఖాజావలి, అర్థాకుల అనిల్, మహేష్ ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలకొండలో పూజలు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరు నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో కందుకూరులోని పార్టీ కార్యాలయం నుంచి, వలేటివారిపాలెం మండలంలోని మాలకొండ పుణ్యక్షేత్రం వరకు 35 కిలోమీటర్ల దూరం బైక్ ర్యాలీ శనివారం చేపట్టారు. మధ్యలో ప్రతి గ్రామంలోనూ ర్యాలీకి ప్రజలు స్వాగతం పలికారు. బడేవారిపాలెం, పోకూరు, పోలినేనివారి పాలెం, వలేటివారిపాలెం, కాకర్ల పాలెం, చుండి, అయ్యవారిపల్లె, మాలకొండ గ్రామాల్లో స్వాగతం పలికారు. మాలకొండ పై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వెలుపల 101 కొబ్బరికాయలు కొట్టారు. నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమ కుమారి , వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య ఉన్నారు.

చంద్రబాబు నాయుడు అరెస్టుకు ఖండన

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిఐడి పోలీసుల ద్వారా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని కోవూరు నియోజకవర్గంలో టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు శనివారం సంఘీభావం తెలిపిన మోషే మాట్లాడారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న దివి శివరాం

నేడు పూర్వ విద్యార్థుల

ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళనం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

శ్రీభేమేశ్వర సంస్కృత పాఠ్య కళాశాల విద్యానగర్‌లో విద్వాన్ చదివిన 1973సంవత్సరం విద్యార్థులు 50ఏళ్ల పిదప స్థానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞానకేంద్రం మినీ హాల్లో నేడు (ఆదివారం) ఉదయం 10గంటల కు ఆనందోత్సాహాలతో కలుసుకుంటున్నారు. బెంగుళూరు, చెన్నయ్,పూణే, హైదరాబాద్‌లో స్థిరపడిన వారేగాక, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో వారి వారి వృత్తులలో స్థిరపడిన దాదాపు 60మంది హాజరవుతున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవిరచయిత, వక్త శ్రీకాళిదాసు పురుషోత్తం, సంస్కృతాంధ్ర పండితులు, మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం సతీమణి ఆంధ్రభా షోపాధ్యాయులు పద్మిని హాజరవుతున్నట్లు నెల్లూరు జిల్లా ఆహ్వాన కమిటీ సభ్యులు సూర్య ప్రకాశరావు, సుబ్బరామయ్య, నరసింహులు, సుబ్బారెడ్డి, రమణయ్యలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్‌కు

అమరావతి స్కూల్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి -పొదలకూరు :రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ (కడప)కు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో నెల్లూరు జిల్లా నుంచి బాలుర విభాగంలో గుంటి లీలా గౌతమ్ ఎంపికయ్యారు. ఆ విద్యార్థి పట్టణంలోని అమరావతి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. ఆ పాఠశాల కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడుతూ తమ స్కూల్ నుండి లీలా గౌతమ్ ఒక్కడే ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని, తల్లిదండ్రులని పాఠశాలలో సన్మానించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు :సర్వేపల్లి నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందజేసే బాధ్యత తమదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో శనివారం ఆయన పర్యటించారు. వివిధ అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత తాటిపర్తి గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం పొదలకూరులో ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లో ఓడిపోయిన సోమిరెడ్డి నిద్రలేస్తే ఏదో విధంగా ఇక్కడ ఉన్న వాళ్ళని ఇబ్బంది పెట్టాలని, ఇళ్లు రాకూడదని ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు. ఆరు నూరైనా, నూరు ఆరైనా సోమిరెడ్డి లాంటి వాళ్లు వంద మంది వచ్చినా సర్వేపల్లి నియోజకవర్గం లో అభివద్ధిని అడ్డుకోలేరని పేర్కొన్నారు. జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, సోమా అరుణ, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు కోనం చిన్న బ్రహ్మయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి, సోమా భాస్కర్, ఎం. శేఖర్, వేణుగోపాల్ రెడ్డి, ఎస్.కె అంజాద్ ఉన్నారు.



వినాయక నిమజ్జనం

ప్రజాశక్తి-నెల్లూరు

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నగరవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు సామూహిక నిమజ్జన ఘట్టాన్ని స్థానిక ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద గల గణేష్ ఘాట్‌లో శనివారం సాయంత్రం వేడుకగా పూర్తి చేశారు. వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ శ్రీమతి స్రవంతి జయవర్ధన్‌పాల్గొన్నారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిమర్జన ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ క్రేన్ల సహాయంతో వినాయక విగ్రహాలను చెరువులో నిమర్జనం చేసే ఘట్టాన్ని మేయర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.

అక్టోబర్‌లో 'ఎపిఎంఎఫ్' జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా మహాసభలు అక్టోబర్ నెలలో నిర్వహించనున్నట్లు ఎపిఎంఎఫ్ అడహాక్ కమిటీ జిల్లా కన్వీనర్ ఐ.మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం జిల్లా అడహాక్ కమిటీ జిల్లా అడహాక్ ఐ మల్లికార్జున్ ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్ లోని రీడింగ్ రూం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటాలడారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కోసం కషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ ఎమ్ ఎఫ్ జిల్లా అడహాక్ కన్వీనర్ ఐ మల్లికార్జున్, అర్హత కమిటీ కో కన్వీనర్ ప్రసాద్, మౌంట్ బాటన్, శ్రీహరి, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

సమాచారం లేకుండా నిర్మాణాలా..?

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి సహకార బ్యాంకు శంకుస్థాపనకు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలకు పిలుపు లేకుండానే ఆ ఏడుగురు నేతలు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో శంకుస్థాపన చేయిస్తారా.. బిసిలు, ఎస్‌సి, ఎస్‌టిల నేతలు పనికిరారా.. అంటూ గట్టుపల్లి చింతలపాలెం వైస్ సర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన జలదంకిలోని స్థానిక పద్మావతి కళ్యాణ మండపంలో మండలంలోని పలువురు వైసిపి నేతలు సొసైటీ బ్యాంకు శంకుస్థాపన తీరును నిరసిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ జలదంకి మండలానికి లిటికేషన్ మండలం అనే పేరు ఉందని, అలాంటి మండలానికి వైసిపి కన్వీనర్‌గా చేవూరి జనార్ధన్ రెడ్డి పార్టీ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి రాజకీయాలలో మూడు నెలల పసిబిడ్డ అని అలాంటి నేతను పైకి తీసుకురావాల్సిన బాధ్యత వైసిపి నాయకుల అందరిపై ఉందన్నారు. కష్టాలలో ఉన్న వైసిపి నేతలకు, కార్యకర్తలకు అండగా నిలిచింది పార్టీ కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డే అని అన్నారు. ఒబిసి నేతకు రూ.50వేలు ఆర్థిక సాయం చేసిన ఘనత జనార్ధన రెడ్డిదే అన్నారు. 30 – 35 సంవత్సరాలుగా తాను రాజకీయాలలో ఉన్నానని జనార్ధన్‌రెడ్డి లాంటి మంచి వ్యక్తిని ఎక్కడ చూడలేదన్నారు. అనంతరం చౌడవరం నాయకులు వల్లంరెడ్డి నర్సారెడ్డి మాట్లాడుతూ సొసైటీ అంటే జలదంకి మండలంలోని 17 పంచాయతీలకు సంబంధించిందని, అలాంటి సొసైటీ బ్యాంకు శంకుస్థాపనకు అందరినీ పిలవకుండా సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి శంకుస్థాపన చేయించిన తీరును విమర్శించారు. సర్పంచులుగా తాము జన బలంతో గెలిచామని, జనబలం లేదంటూ రవిరెడ్డిపై విరుచుకుపడ్డారు. ఇప్పటికీ మేమంతా సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి అడుగుజాడలలోనే నడుస్తున్నామని మర్రిపాడులో జరిగిన సమావేశంలో కూడా అందరిని కలుపుకుపోవాలని మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి చెప్పామన్నారు. ఇప్పటికైనా జలదంకి మండలంలోని వైసిపి నేతలు అందరిని ఒక చోటకు చేర్చి, సమావేశం ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జలదంకి సర్పంచ్ చలంచర్ల అనురాధ, వాకా శ్రీనివాసుల రెడ్డి, అన్నారెడ్డి చంద్రారెడ్డి, జ్యోతి రామచంద్ర రావు, పసుపులేటి ప్రసాదు, వంటేరు చిన్న లక్ష్మీ నర్సారెడ్డి, పలుకూరి రవిచంద్ర, కుసుక్కుర్తి రమణయ్య, గుర్రం జగ్గయ్య నాయుడు, మారుపూడి శోభన్ బాబు, వర్ధనేని మురళి, బాబుల్ రెడ్డి, సయ్యద్ ఖాజా రహంతుల్లా, తక్కోలు నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండలంలో పలు కీలకమైన శాఖలకు చెందిన అధికారుల గైర్హాజరుతో 3 నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా ముగిసింది. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో ఎంపిపి ఆలూరి కొండమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామీణ ప్రజలు అనేక సమస్యలపై నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కారం కాక అధికారులకు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నారు. పలు కీలక శాఖలకు చెందిన తహశీల్దార్, ఉపాధి హామీ పథకం ఎపిఒ, విద్యుత్ శాఖ ఎఈలతో పాటు మండలంలోని అనేక గ్రామాల ఇరిగేషన్ చెరువులతో ఎలాంటి సంబంధం లేకుండా ఇష్టారాజ్యంగా గ్రావెల్ దోచుకుంటున్నా నోరు మెదపని జలవనరుల శాఖ ఏఈలు సైతం సమావేశానికి గైర్హాజరవడంపై ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు సమస్యలపై సమాధానం చెప్పాల్సిన అధికారులు సమావేశానికి గైర్హాజరవ్వడంతో సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక ప్రజాప్రతినిధులు సమావేశం మధ్యలోనే తిరిగి వెళ్లిపోవడం సభికులను ఆలోచింపజేసింది. సమావేశానికి దాదాపు 20కు పైగా వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కావాల్సి ఉండగా ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యలపై కీలక శాఖల అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టడం గమనార్హం. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిఇఇ కృష్ణప్రసాద్, ఇఒపిఆర్‌డి ఎస్.ఎం.మహేశ్వ, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయుడు, వైస్ ఎంపిపి పాముల రజియ్య, ఎంపిటిసి గంగసాని యాదగిరి, పంచాయతీరాజ్ ఏఈ బి.నాగశంకర్ సింగ్, హౌసింగ్ ఏఈ నరేంద్ర రెడ్డి, ఎపిఎం టి.కాంతారావు, ఉద్యానవన శాఖ అధికారి ఎం సుధామయి, పలు గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి రూరల్ : బాపట్ల జిల్లాలో సెప్టెంబర్ 25వ తేదీన వేలాది మందితో కూలీ దండు మహా ప్రదర్శన జరుగుతుందని, వ్యవసాయ కార్మిక ఉపాధి హామీ కూలీలు 25వ తేదీన జరిగే కూలీ దండు మహాప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గాబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహాసభలు సెప్టెంబర్ 25, 26, 27 తేదీలలో బాపట్ల జిల్లాలో జరుగనుండటంతో స్థానిక సిపిఐ కార్యాలయంలో మహాసభల గోడ పత్రికలను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యకాస నాయకులు అరుమూరు సుబ్రమణ్యం, సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి కె.నాగారాజు, నరసింహారెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి రావాల్సిన రాయితీలు అయినా సోపు, చెప్పులు, పారిశుద్ధ్య పనిముట్లు అందించాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి.హజరత్తయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జె.నాగరాజు, అధ్యక్షుడు మునీర్ భాషా, ట్రెజరర్ ఎం.చెంచయ్య, కె.నాగరాజు, బి.వాసు, పి.కృష్ణయ్య పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో 'స్వచ్ఛ భారత్'

ప్రజాశక్తి-అల్లూరు : నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నా భూమి – నా దేశం, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి ప్రతి విద్యార్థి మట్టిని సేకరించి కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి మహేంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాలలోని అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ కలను సాకారం చేస్తాం..

ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం స్వచ్ఛ భారత్ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కరుణా సాగర్, కళాశాల జాతీయ సేవ కార్యక్రమం అధికారి డాక్టర్ ఎం.కిషన్ తేజ్ కళాశాల విద్యార్థులతో మహాత్మాగాంధీ కలలు గన్న స్వచ్ఛ భారత్ కలను సాకారం చేస్తామని ప్రతిజ్ఞ చేపించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.కరుణాసాగర్, విద్యార్థి కార్యకలాపాల అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ పాల్గొన్నారు.

క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గ్రామీణ ప్రాంత క్రీడా విద్యార్థుల ప్రతిభ గుర్తించడంతోపాటు వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు నిర్ధేశించిన ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికలలో భాగంగా మూడవరోజు శనివారం కబడ్డీ, బాల్ బ్యాట్మెంటన్, త్రోబాల్ క్రీడాంశాల టోర్నమెంట్ కం సెలక్షన్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 250 మంది క్రీడాకారులు హాజరు కాగా ఉత్తమ ప్రదర్శన కనపరిచిన క్రీడాకారులను జిల్లాకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 20వ వార్డు కౌన్సిలర్ రెడ్‌క్రాస్ చైర్మన్ సాదిక్ హుస్సేన్ పాల్గొన్నారు. కార్యక్రమం నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సూరా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని క్రీడల్లో పాల్గొంటే విజయం సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనంతలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీదేవి, సిహెచ్ సురేష్, గౌరీ, జమున పాల్గొన్నారు.

గీతాంజలిలో మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్ గైనకాలజీ నిపుణులు డాక్టర్ సంధ్యారెడ్డి, సింహపురి దంత వైద్యశాల డెంటిస్ట్ డాక్టర్ పి శ్రీనివాసులు రెడ్డి, మంజూర హాస్పిటల్ చర్మ వైద్య నిపుణులు డాక్టర్ మంజూర, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సందీప్ కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ వై మురళీకృష్ణ పర్యవేక్షించారు.

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-కొడవలూరు : రైతుల దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలో రీ సర్వే ద్వారా 620 మంది రైతులకు సంపూర్ణ హక్కులతో రూపొందించిన పట్టాదారు పాసుపుస్తకాలను యల్లాయపాలెంలో శనివారం ఎంఎల్ఎ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్, డిఎల్‌డిఎ చైర్మన్లు వీరి చలపతి రావు, గొల్లపల్లి విజయకుమార్, తహశీల్దారు రమాదేవి, ఎంపిడిఒ సుబ్రమణ్యం, ఎంపిపి జ్యోతి, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నాయకులు ఇసనాక సునీల్ రెడ్డి, కే.వెంకటరమణారెడ్డి, ఆర్.రాజేష్ రెడ్డి, ఎస్కే.భాషా, సమీఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఆయాల సమస్యలను పరిష్కరించాలి

ఆత్మకూరులో నిరసన చేపడుతున్న అంగన్‌వాడీ వర్కర్లు

ప్రజాశక్తి-కావలి రూరల్

అంగన్‌వాడీ సెంటర్లో పని చేస్తున్న ఆయమ్మల సమస్యలను పరిష్కరించాలని, అలాగే అసెంబ్లీలో అంగన్‌వాడీల సమస్యలపై చర్చించాలని అంగన్‌వాడీ నాయకులు కోరారు. శనివారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు అంగన్‌వాడీ ఆయమ్మలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహానా బేగం మాట్లాడుతూ ఇంట్లో గృహిణులు అన్ని రకాల పనులు చేసిన గుర్తింపు కానీ, గౌరవం గానీ, వేతనం కానీ, వారి శ్రమకు గౌరవం వేతనం లేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో అంగన్‌వాడీల హెల్పర్లు కూడా జీవిస్తున్నారని తెలిపారు. రూ.7వేల జీతంతో పెరిగిన ధరలతో బతకడం చాలా కష్టంగా మారిందన్నారు. ఒంటరి మహిళలు ఎక్కువమంది ఉన్నప్పటికీ ఈ చాలీచాలని జీతం కోసం నెలనెలా ఎదురుచూస్తూ జీవిస్తున్నారని తెలిపారు. కనీసం వితంతు పెన్షన్లు ఒంటరి మహిళ పెన్షన్లు సంక్షేమ పథకాలు అమలు నోచుకోవడం లేదన్నారు. పాచిపని చేసే వారికి వంట పని చేసే వారికి నెలకు రూ.10వేలు తీసుకొస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పే అన్ని పనులు చేసుకుంటూ సెంటర్లకు పిల్లలను తీసుకురావడం తల్లిలాగా వారిని భోజనం పెట్టడం నిద్రపుచ్చడం వంటి సేవలు చేస్తున్న ఈ ఆయమ్మలకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం అమలు చేయాలని రాజకీయాల జోక్యం లేకుండా హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. వర్కర్ పని హెల్పర్ పనిచేస్తున్న మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లకు గుర్తించాలని తెలియజేశారు. రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకి పెంచాలని, వర్కర్లు గానీ హెల్పర్లు గానీ చనిపోతే మట్టి ఖర్చులకు రూ.20వేలు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి మాల్యాద్రి, అంగన్‌వాడీ హెల్పర్లు ఎం.సుగుణమ్మ, బోగోలు, శివకుమారి బ్రాహ్మణ క్రాక, కుమారి రుద్రకోట, ధనలక్ష్మి, సర్తాజ్ బాను, కచ్చెరిమిట్ట వెంకటరమణమ్మ క్రిష్టియన్ పేట, కళ్యాణి జలదంకి, హజరతమ్మ, సర్వాయపాళెం, కవిత ముసునూరు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అసెంబ్లీ సమావేశాలలో అంగన్‌వాడీల సమస్యలు సమస్యలు చర్చించాలని, అలాగే అంగన్‌వాడీ వర్కర్లను, హెల్పర్లను, మినీలను, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.రాధమ్మ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ హెల్పర్స్ ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా మున్సిపల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్ మాట్లాడుతూ 21వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌ఆర్‌ఎస్ ఫేస్ రికగ్నైజ్ యాప్‌తో పాటు వివిధ రకాల యాప్‌లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా నాయకురాలు టి.లక్ష్మి, హెల్పర్స్ పాల్గొన్నారు.

ఎన్నికల ముందే మహిళా బిల్లు అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి : 2024 ఎన్నికలకు ముందే మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద ప్రకటనలో కోరారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 27 ఏళ్ల క్రితమే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని మహిళలు డిమాండ్ చేస్తుండగా ఎట్టకేలకు ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రవేశపెట్టబడిన మహిళా రిజర్వేషన్ బిల్లు రెండు సభల్లో ఆమోదించబడిందని తెలిపారు. పార్లమెంటు విజయవంతంగా ఆమోదించిన తర్వాత చట్ట రూపంలోకి వచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు జరపడం ప్రభుత్వ ధర్మమన్నారు. జనాభా లెక్కలు, డీలిమిటేషన్ 2027లో జరుగుతాయనీ, ఆ తర్వాత వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికలప్పటికి గానీ మహిళా రిజర్వేషన్ అమలుకాదనీ కేంద్ర ప్రభుత్వం మెలికవేస్తూ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అత్యధిక మెజారిటీతో ఆమోదించబడిన చట్టాన్ని అమలు చేయడానికి 2029 దాకా ఆగాలనడం హాస్యాస్పదమన్నారు. ఆ మాత్రం దానికి ఇప్పుడే ప్రత్యేక సమావేశాల్లో చట్టం చేయడం దేనికని మహిళలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. ఇదంతా బిజెపి 2024 ఎన్నికల్లో మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికే కాక, మరెందుకు.. అని కావలి ఉమెన్ ఫోర్స్ భావిస్తుందన్నారు. ఒబిసి, ఎస్‌టి, ఎస్‌సి, ముస్లిం మైనారిటీ అల్పసంఖ్యాక వర్గాల మహిళా జనాభాను దృష్టిలో పెట్టుకుని లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33శాతం రిజర్వేషన్లను మహిళలకు ఈ చట్టాన్ని అనుసరిస్తూ నియోజకవర్గాలను మహిళలకు కేటాయించాలన్నారు. ప్రతి రాజకీయ పార్టీ అలా ఇచ్చి, మహిళా సాధికారతపై తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సంస్కరణలతో ప్రజలపై భారాలు

ప్రజాశక్తి-కావలి రూరల్

విద్యుత్ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపుతున్నాయని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. స్థానిక 20వ వార్డు శాంతినగర్‌లో పెరిగిన విద్యుత్ ఛార్జీలపై స్థానిక ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య కేంద్ర ప్రభుత్వం 2022 పేరుతో తీసుకొని రానున్న విద్యుత్ సంస్కరణకు మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసే దానికి సంసిద్ధమవుతుందని ఎద్దేవా చేశారు. నాలుగు సంవత్సరాల నుండి కరెంటు చార్జీలను అనేకసార్లు పెంచినందున చేతివృత్తులు చిన్న పరిశ్రమలు మూతబడిపోయి దాని వల్ల అన్ని రంగాల ప్రజలు ఉపాధి కోల్పోతున్నారు ఉపాధి దెబ్బతిని పేదల కుటుంబాలు అస్తవ్యస్తంగా మారుతున్నావని తెలిపారు. పెరిగిన కరెంటు బిల్లుతో పాటు నిత్యవసర వస్తువుల ధరలను కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, పి.సత్యనారాయణ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి



వృత్తి విద్యా శిక్షణతో మహిళలకు టైలరింగ్ బ్యూటీషియన్ కోర్సులను కాకర్ల ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత నియోజవర్గ టిడిపి నాయకులు కార్ల సురేష్ ఉచితంగా శిక్షణ ఇచ్చి నైపుణ్య ధ్రువపత్రాలను తన సతీమణితో అందజేశారు. శనివారం వింజమూరు మండలకేంద్రంలో చైతన్య టెక్నో స్కూల్ సమీపంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వృత్తి విద్యా శిక్షణా కేంద్రంలో టైలరింగ్ బ్యూటీషియన్ కోర్సుల శిక్షణ ఉచితంగా పూర్తి చేసుకొన్న వారికి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నింట్లో సమానమని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నాడే పెద్దపీట వేశారని అందులో భాగంగా నియోజక వర్గంలో మహిళలు చేతన్య వంతులను చేసేందుకే వృత్తి విద్య కోర్సులైన టైలరింగ్ బ్యూటీషియన్ ఉచిత కోర్సులతో శిక్షణ ఇస్తున్నామని ఇప్పటికే రెండు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామని రెండో బ్యాచ్ 45 మంది ఈ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నైపుణ్య ధ్రువత్రాలను అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాకర్ల ట్రస్ట్ సిఇఒ కాకర్ల వెంకట్, మన్నెం మధురెడ్డి, కోనేటి మార్కండేయులు, తుమ్మల కిరణ్, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, గానుగపెంట నరేంద్ర, బైపిరెడ్డి రవిశంకర్ రెడ్డి, వృత్తి విద్యా కోర్సుల ఇన్‌ఛార్జి మేకల అనిలా, నిఖిత పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిపిఎస్ అమలు కోసం రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై నిరసనగా ఆత్మకూరులోని బిఎస్‌ఆర్ సెంటర్‌లో శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జిపిఎస్ విధానం ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎవరు ఆమోదం తెలపడం లేదని ఉద్యోగులంతా కేవలం ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మాత్రమే కోరుతున్నారని డిమాండ్ చేశారు. 2003 డిఎస్‌సి వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ వారికి కూడా జిపిఎస్‌లోకి తేవడం దుర్మార్గమైన చర్య అని కావున వెంటనే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో సభ్యులు బి.శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా జిపిఎస్ అమలు చేయడం దుర్మార్గమని 25వ తేదీకి సోమవారం చలో కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్కువ మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, గంగాధర్, రామ సుబ్బారెడ్డి, షేక్ ఖాదర్ భాషా, మల్లికార్జున, వెంకటేశ్వర్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, షేక్ ఖాదర్ బాషా, వై రమణారెడ్డి, ఖజా రసూల్, రఫీ, సుబ్బయ్య, యూసఫ్, హరికృష్ణ, ఖాజారెడ్డి, తదితరులున్నారు.

కలెక్టరేట్ ముట్టడి విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి : 25న చేపట్టే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి, తహశీల్దార్ జగదీష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారంలో సి.పి.ఎస్ రద్దు చేస్తామని ప్రతిపక్షంలో వున్నప్పుడు ఇచ్చిన హామీని మరచి 4 సంవత్సరాల అధికారం తరువాత ఇప్పుడు జి.పి.ఎస్ అనే కొత్త విధానాన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు వ్యతిరేకిస్తూ ఉన్నా కూడా బలవంతంగా ప్రభుత్వం ప్రతిపాదించడం కేబినెట్ అంగీకారం తెలపడం ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలను మోసం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో ఎ.పి.సి.పి.ఎస్.ఇ.ఎ, యు.ఎస్. 22వ తేదీ నుండి నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరుకావడం 23న తాలూకా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేపట్టామని, 25న చలో కలెక్టరేట్ ముట్టడిని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఒ.పి.ఎస్ కోసం నిరసన తెలిపామని తమ సమస్యను ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు.

ఉదయగిరిలో..

పలుచోట్ల టిడిపి నిరసనలు

పసుపులేటి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

నిరసన ర్యాలీ చేపడుతున్న పసుపులేటి

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమ కేసు పెట్టి, జైలులో పెట్టిన మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడును తక్షణం విడుదల చేయాలంటూ పిఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పి.ఎస్.ఆర్. ట్రస్ట్ కార్యాలయం వద్ద నుండి ట్రంక్ రోడ్డు మీదుగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో పాల్గొన్న ప్రదర్శకులు చంద్రబాబును వెంటనే విడుదల చేయాలనీ, అయనపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని నినదించారు. ఈ ప్రదర్శనలో దాదాపు 5వేల మందికి పైగా శ్రామికులు పాల్గొన్నారు. స్థానిక బ్రిడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పసుపులేటి సుధాకర్ పూలమాలేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దాదాపు 37సంవత్సరాలు మచ్చ లేని రాజకీయాలు చేసిన నిజాయితీపరుడు నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. రానున్నది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమని, ఆయన జైలు నుండి కడిగిన ముత్యం లా బయటకు వస్తారని ఆకాంక్షించారు.

ప్రజాశక్తి-కావలి : నారా చంద్రబాబు నాయుడుపై కుట్ర విషయంలో అంతిమ విజయం న్యాయం వైపే ఉంటుందని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. బాబుపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శనివారం 10వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పాల్గొన్న సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలోని ఎస్‌సి ఎస్‌టి నాయకులు, ఎస్‌సి ఎస్‌టి విభాగం సభ్యులతో నిరాహార దీక్షలు చేస్తున్నామని తెలిపారు. "నేను సైతం – బాబు కోసం" అనే బోర్డును ఏర్పాటు చేసి అందులో సంతకాలను చేశారు. దీక్ష ముగింపు సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాట్లాడుతూ దగదర్తిలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై సహించలేని గ్రామస్తులు కోర్టుకు పిల్ రూపంలో సమర్పించారని, హైకోర్టు నుండి రెవెన్యూ, మైనింగ్ శాఖలకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎంఎల్ఎ తనకు తెలియదంటూ చెప్పడం విడ్డూరంగా ఉందని, అందరి బండారాలు బయటపెట్టి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దోషులందరినీ జైలుకు పంపించడం ఖాయమన్నారు. చంద్రబాబు నాయుడుని రాజకీయ కక్షతో అరెస్టు చేశారా.. లేదా.. అన్న విషయాన్ని చిన్న పిల్లలను అడిగినా చెబుతారన్నారు. బాబు ఏ తప్పు చేయలేదు కాబట్టే, దేశ విదేశాల్లో సైతం ఆయనకు రోజురోజుకు మద్దతు పెరుగుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి తరిమికొట్టకపోతే, రాష్ట్రం పరిస్థితి అంధకారమవుతుందని సూచించారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచకాలు, వైసిపి నేతలు ఎస్‌సి ఎస్‌టిలపై చేస్తున్న అక్రమ దాడులపై టిడిపి కుటుంబ సభ్యులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, చిట్టాబత్తిన మాల్యాద్రి, జ్యోతిబాబురావు, దేవకుమార్, చల్లంచర్ల రాజా, మొగిలి కల్లయ్య, గోసు రవియాదవ్, అక్కిలిగుంట సూర్య ప్రకాష్ రావు, వల్లూరి వెంకట కిరణ్ కుమార్, కుల్లూరు అశ్విని, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నార చంద్రబాబు నాయుడు అన్ని అక్రమ కేసులను అన్ని కేసుల నుండి విముక్తి పొంది కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపుడి లాబాన్ అన్నారు. శనివారం కలిగిరిలోని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు కార్యాలయ ఆవరణలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో వరికుంటపాడు ఎస్‌సిసెల్ శ్రేణులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తప్పుడు కేసులు పెట్టి తెలుగుదేశాన్ని ఇబ్బంది పెట్టడం అవివేకమని ప్రజలందరూ ఈ పరిణామాన్ని గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కొనిగిపోగు వెంగయ్య, నందిపాటి అరోను, పలు గ్రామాలకు చెందిన ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరి బొల్లినేని కార్యాలయంలో కలిగిరి మండల టిడిపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, టిడిపి నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ మాట్లాడుతూ శుక్రవారం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి చేశాడు కాబట్టే సెంట్రల్ జైలుకు కాకుండా అమెరికాకు పంపుతారా అని మండల వైసిపి కన్వీనర్ రవీంద్ర రెడ్డి మాట్లాడారని తెలిపారు. వింజమూరు నేతాజీ కాలేజీలో పార్ట్నర్ వి ఆ కాలేజీ లో 30 కంప్యూటర్‌లతో, అన్ని సదుపాయాలతో గత ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు. ఆ విషయం తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, బిసిసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర, ఊసా మాల్యాద్రి, అంకిరెడ్డి, స్వర్ణ కొండయ్య, బి.వేణు, కొండలరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పార్లమెంట్ అధ్యక్షులు కాకి ప్రసాద్ ఎస్.సి. సెల్ ఇన్‌ఛార్జి స్వర్ణ కొండ, కొండలరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు :

రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుందని, అభివృద్ధిని మరచి, కేవలం కక్ష రాజకీయాలే టార్గెట్‌గా పాలన కొనసాగుతుందని ఇటువంటి చర్యలతో రాష్ట్ర ప్రగతి అంధకారంలోకి వెళుతుందని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని కాకొల్లువారి పల్లెలో వైసిపి ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి భారీగా మహిళలు తరలివచ్చి సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండల కన్వీనర్ మధుసూదన్ రావు, మాజీ కన్వీనర్ వెంకయ్య నాయుడు, పొకా మహేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు కాకొళ్ల రమణయ్య, చంద్రు పూర్ణచంద్రరావు, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపై ఆధారాలు లేని అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రి రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటాడన్నారు. ముఖ్యమంత్రి అభివృద్ధిని మరిచి విద్వేషాలతో విధ్వంశాలతో పాలన సాగిస్తున్నారని రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజలు తగిన శాస్తి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు పఠాన్ నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

సిఎంపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని రకాలుగా శ్రమిస్తున్నారని, అలాంటి ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు ఎదుర్కొని అరెస్ట్ అయిన చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వైసిపి నాయకులు అన్నారు. శనివారం ఆత్మకూరులోని ఎంఎల్ఎ కార్యాలయంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు గతంలో తాను చేసిన అవినీతికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం అవి రుజువు కావడంతోనే అరెస్ట్ అయ్యారన్నారు. అంతేకాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ కక్షతో ఆయనను అరెస్ట్ చేయించారని చెప్పడం సమంజసం కాదన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, రెవెన్యూ, హౌసింగ్ సమస్యలతో పాటు ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని, రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ఏ శాసనసభ్యుడు చేయని విధంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, బట్టేపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, బోయల చిరివెళ్ల సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి, రఘురామిరెడ్డి, బొడ్డు గిరినాయుడు తదితరులున్నారు.

కదంతొక్కిన అంగన్‌వాడీ వర్కర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రస్తుతమున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో, పాదయాత్రలు నిర్వహిస్తున్న సందర్భంలో ఎన్నికల ప్రచారంలో అంగన్‌వాడీ వర్కర్లకు ఆర్భాటంగా చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి), ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) మూడు సంఘాలు కలిసి ఐక్య కార్యాచరణను రూపొందించుకున్నాయి. ఈ కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా 22వ తేదిన జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆర్‌డిఒ కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీలు ధర్నా చేయాలని, 23వ తేదిన అదే తరహాలో అంగన్‌వాడీ హెల్పర్స్ ధర్నా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ నిర్ణయాన్ని అనుసరించి నగరంలోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట రెండు రోజుల పాటు అంగన్‌వాడీలు, అంగన్‌వాడీ హెల్పర్లు చేపట్టిన ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీలకు అనుకూలంగా ప్రభుత్వం చర్చలు నిర్వహించి నిర్ణయం తీసుకోని పక్షంలో 25వ తేదిన లక్షలాది మంది అంగన్‌వాడీలు, అంగన్‌వాడీ హెల్పర్లు విజయవాడకు చేరుకొని ధర్నా చౌక్ వద్ద భారీ ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఈ ధర్నాను భగ్నం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సహకారంతో అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో 25వ తేదిన విజయవాడలో ధర్నా చేసేందుకు పోలీసుల నుంచి ఎటువంటి ముందస్తు అనుమతులు లేవని, విజయవాడ నగరం అంతా 144 సెక్షన్ అమలులో ఉందని, అంతే కాకుండా పోలీసు యాక్టు సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నట్లు విజయవాడ పోలీసు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరైనా పోలీసు నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే వారిపై ఇండియన్ పీనల్ కోడ్ ను అనుసరించి సెక్షన్ 143, 290,188, ఆర్ డబ్ల్యూ 149, సెక్షన్ 39, తదితర సెక్షన్ల క్రింద పోలీసు కేసులు నమోదు చేయనున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ విషయంలో అక్రమాలకు పాల్పడ్డారంటూ ఎసిబి అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు రిలే దీక్షలు, పోస్టు కార్డు ఉద్యమం, బంద్ విమోచనా యాగాలు, సర్వమత ప్రార్ధనలు ఇలా రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయాలని, విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలను పెంచి ఆర్థిక భారాలు మోపడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే క్రమంలో రాజకీయ పార్టీలు చేసే నిరసన కార్యక్రమాలను అధికార పార్టీ పోలీసుల సహకారంతో భగ్నం చేయడం, నిరసన చేస్తున్న కార్యకర్తలను, నాయకులను గృహ నిర్బంధం చేయడంపై అభ్యంతరం తెలియజేస్తూ వామపక్ష పార్టీలు 27వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిద్ధమవుతున్నాయి. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు. నిమజ్జనోత్సవాలను సైతం అంగరంగ వైభవంగా చేపట్టారు.

వీక్షణం

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.గీత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని, స్టోర్ రూమ్‌లోని ఫల సరుకులను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న విద్యార్థునులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా జిసిడిఒ టి.మమత, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఉన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

నా క్లయింట్ అయిన **బంగారాచారి సరోజ,** భర్త లేట్ **రంగరాజు** నివాసం: డోర్ నెం.24-1-182, గొల్లవీధి, గంగమ్మ గుడి దగ్గర, మూలాపేట నెల్లూరు సిటీ వాస్తవ్యులు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ **తేది: 30-07-2023** న లీలామహల్ దగ్గర జెరాక్స్ తీసుకొని వి.ఆర్.సి. సెంటర్ ఆటో కొరకు పోవుచుండగా మార్గమధ్యలో **ఒరిజినల్ రిజిష్టరు లింకు డాక్యుమెంటు నెం.1369/1971** పడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషకం పొందగలరు.

వి. ధనమ్మ, ఎం.ఎ., బి.ఎల్., బి.ఇ.డి.,
అడ్వకేట్, ఫత్తేఖాన్‌పేట,
సిటీ హైట్స్ అపార్ట్‌మెంట్, నెల్లూరు.
సెల్: **63050 20271**

గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు : కందుకూరు

S.O.P.No. 3/2022

Between :
1. **దారా సునీత** ... పిటిషనర్
2. **దారా రెనీషా**
3. **దారా సమీహ,** 2,3 వారలు మైనర్లు అయినందున వారి తల్లిగారైన దారా సునీత (P1) నేచరల్ గార్డియన్‌గా వ్యవహరించు చున్నారు.

Vs

1. **అంచుపోగు శివకుమార్**
2. **ఎస్.బి.ఐ. (SBI) లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్,** ఒంగోలు ... రెస్పాండెంట్స్

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయనది ఏమనగా నా క్లయింటు అయినటువంటి **దారా సునీత,** భర్త **దారా కోటేశ్వర రావు** (లేట్), తన భర్త గారైన **దారా కోటేశ్వర రావు** (లేట్) రెండవ ప్రతివాది నుండి పొంది వుండిన **లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ** నగదు పొందుటకు, కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ద్వారా **"సక్సేషన్"** సర్టిఫికేషన్ కొరకు పిటీషన్ దాఖలు చేసివున్నారు. సదరు సర్టిఫికేట్ మంజూరు విషయంలో ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల అట్టి వారు, వారి యొక్క ఆక్షేపణలను వ్రాతపూర్వకంగా **తే03-10-2023ది ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు నందు తెలియపరచగలరు. లేనియెడల వారి పేరున సదరు "సక్సేషన్" సర్టిఫికేట్ మంజూరు చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేది: **22-09-2023** ఇట్లు
స్థలం : **కందుకూరు** **టి. రాజేష్**
పిటిషనర్ తరపు అడ్వకేట్
కందుకూరు